## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA


Telangana | సంపుటి: 1, సంచిక: 173 | volume::1, Issue:173 | బుధవారం 21 జనవరి 2026 పేజీలు : 8 వెల : 3.00

## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతలు స్వీకరణపై ప్రధాని మోదీ అభినందనలు



**న్యూఢిల్లీ:** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబీన్ కు ప్రధాని నరేంద్ర మోదీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కీలక పదవికి ఎంపికైన అతి పిన్న వయసు నాయకుల్లో నితిన్ నబీన్ ఒకరుగా నిలవడం పార్టీకి గర్వకారణమని ప్రధాని పేర్కొన్నారు. అవిరామమైన కృషి, అంకితభావం, పూర్తి బాధ్యతతో పార్టీ కోసం పనిచేస్తూ నితిన్ నబీన్ ఈ స్థాయికి ఎదిగారని మోదీ ప్రశంసించారు. సంస్థాగత నైపుణ్యం, కార్యాచరణలో స్పష్టత, కార్యకర్తలతో ఉన్న సన్నిహిత అనుబంధం ఆయన నాయకత్వానికి బలమైన పునాదులని వ్యాఖ్యానించారు. నితిన్ నబీన్ శక్తివంతమైన, ఉత్సాహభరిత నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ మరింత బలపడుతుందన్న పూర్తి విశ్వాసం ఉందని ప్రధాని తెలిపారు. దేశవ్యాప్తంగా పార్టీని మరింత సుసంఘటితం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నితిన్ నబీన్ నాయకత్వంలో బీజేపీ కార్యకర్తలందరూ కొత్త ఉత్సాహం, కొత్త సంకల్పంతో దేశసేవ, ప్రజాసేవ అనే లక్ష్యాలను మరింత దృఢంగా ముందుకు తీసుకెళ్తారని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

## ఆదిలాబాద్‌లో విషాదం: మైనర్ బాలిక ఆత్మహత్య, బాలుడు ఆత్మహత్యాయత్నం



**ఆదిలాబాద్:** ఆదిలాబాద్ జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. చదువుపై దృష్టి పెట్టాల్సిన వయసులో ప్రేమలో పడ్డ ఇద్దరు మైనర్ల విషయంలో తల్లిదండ్రులు మందలించడంతో ఒక బాలిక ఆత్మహత్యకు పాల్పడగా, బాలుడు ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ ఘటన జిల్లా బేల మండలం పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే, బేల మండలం ఆకుర్ల గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలుడిని, పాఠన్ గ్రామానికి చెందిన పదో తరగతి చదువుతున్న 16 ఏళ్ల బాలిక ప్రేమించింది. ఈ విషయం తెలిసిన బాలిక తల్లిదండ్రులు ఆమెను చదువుపై దృష్టి పెట్టాలని మందలించారు. దీనితో తీవ్ర మనస్తాపానికి గురైన బాలిక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ప్రియురాలి ఆత్మహత్య విషయం తెలిసిన బాలుడు కూడా పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలుడి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో ఇరువురు కుటుంబాల్లో విషాదం నెలకొంది. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మైనర్ల విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మానసికంగా సహాయపడేలా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## వికసిత్ భారత్ లక్ష్యంలో తూర్పు భారతానికి కీలక పాత్ర: కేంద్ర మంత్రి జై శంకర్




**న్యూఢిల్లీ:** దేశ అభివృద్ధి ప్రయాణంలో 21వ శతాబ్ద తొలి పాదంలో భారత్ గణనీయమైన ప్రగతిని సాధించిందని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్ అన్నారు. ఓటీవీ న్యూస్ నిర్వహించిన వార్షిక కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న సందర్భంగా ఆయన దేశ ఆర్థిక, సామాజిక, అంతర్జాతీయ స్థాయిలో భారత్ ఎదుగుతున్న పాత్రపై తన అభిప్రాయాలను వెల్లడించారు. గత కొన్నేళ్లుగా దేశంలో కొనసాగుతున్న అభివృద్ధి వేగమే రాబోయే దశాబ్దాల్లో భారత్‌ను ముందుకు నడిపించే ప్రధాన శక్తిగా మారిందని జై శంకర్ పేర్కొన్నారు. సంస్కరణలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ మార్పులు, ప్రపంచంతో బలపడుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యాలు భారత్‌కు కొత్త అవకాశాలు తీసుకొస్తున్నాయని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో తూర్పు భారత ప్రాంతానికి అత్యంత కీలకమైన పాత్ర ఉందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. తూర్పు భారతంలో ఉన్న సహజ వనరులు, మానవ వనరులు, పారిశ్రామిక అవకాశాలు దేశ అభివృద్ధికి ప్రధాన ఆధారంగా నిలవనున్నాయని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో విధానాలు అమలు చేస్తోందని వివరించారు. భారత్ ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న శక్తిగా నిలుస్తోందని, దేశ అంతర్గత అభివృద్ధితో పాటు గ్లోబల్ వేదికలపై భారత్ స్వరం మరింత బలపడుతోందని జై శంకర్ తెలిపారు. సమిష్టి కృషితో వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు ప్రజలందరిపై ఉందని ఆయన పిలుపునిచ్చారు.

## సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు నాణ్యమైన గాగుల్స్ పంపిణీ



**హైదరాబాద్:** సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు సిబ్బంది కంటి భద్రతకు చర్యలుగా నాణ్యమైన గాగుల్స్‌ను పంపిణీ చేసినట్లు సైబరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) డా. గజరావు భూపాల్ తెలిపారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ గాగుల్స్‌ను సిబ్బందికి అందజేశారు. రోడ్లపై దీర్ఘకాలం విధులు నిర్వర్తించే ట్రాఫిక్ పోలీసులకు కాలుష్యం, ధూళి, తీవ్రమైన ఎండ వంటి సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో ఈ గాగుల్స్ ఉపయోగకరంగా ఉంటాయని జాయింట్ సీపీ పేర్కొన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఇటువంటి చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాదాపూర్ ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావుతో పాటు మాదాపూర్, మెద్చల్, కూకట్‌పల్లి, బాలానగర్ పరిధుల ఏసీపీలతో పాటు పలువురు ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు హాజరయ్యారు. సిబ్బంది సంక్షేమం పెరిగితే విధి నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు వ్యవస్థలో మానవ వనరుల భద్రత, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ అధికారులు స్పష్టం చేశారు

## వివేకానంద రెడ్డి హత్య కేసు: సీబీఐ దర్యాప్తుపై సుప్రీంకోర్టు ఆగ్రహం



**న్యూఢిల్లీ:** స్వర్గీయ వివేకానంద రెడ్డి హత్య కేసులో సీబీఐ చేపడుతున్న తదుపరి దర్యాప్తుపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ట్రయల్ కోర్టు ఇచ్చిన తదుపరి దర్యాప్తు ఆదేశాలను సవాల్ చేస్తూ సునీత రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారాన్ని విచారించిన ధర్మాసనం, ఇంకెంతకాలం దర్యాప్తు కొనసాగించాలని అనుకుంటున్నారని సీబీఐని ప్రశ్నించింది. ఈ కేసులో మళ్లీ మినీ ట్రయల్ నిర్వహించాలనే ఉద్దేశమా? అని నిలదీసింది. ఇలాగే సాగితే దర్యాప్తు పూర్తవడానికి మరో పదేళ్లు పడుతుందని వ్యాఖ్యానిస్తూ, సీబీఐ తన వైఖరిని స్పష్టంగా తెలియజేయాల్సిందేనని ఆదేశించింది. సీబీఐ తరపున హాజరైన న్యాయవాది తమ వైఖరిని తెలియజేయడానికి కొంత సమయం కావాలని కోరగా, అందుకు ధర్మాసనం అంగీకరించింది. తదుపరి దర్యాప్తు అవసరం లేదనుకుంటే కేసును క్లోజ్ చేయాలని, అవసరం ఉందని భావిస్తే ఎంత మేరకు దర్యాప్తు కావాలో స్పష్టంగా చెప్పాలని సుప్రీంకోర్టు పేర్కొంది. సీబీఐ వైఖరి ఆధారంగా తాము తుది నిర్ణయం తీసుకుంటామని కోర్టు స్పష్టం చేసింది. తదుపరి దర్యాప్తుకు అనుమతి ఇస్తే, దాని ప్రభావం బెయిల్ అంశాలపై ఎలా ఉంటుందన్నదీ పరిశీలించాల్సి ఉంటుందని పేర్కొంది. అన్ని అంశాలను సమతుల్యంగా పరిగణనలోకి తీసుకుని అవసరమైతే ట్రయల్ కోర్టు ఆదేశాలను సవరించాల్సి ఉంటుందని తెలిపింది. ఈ కేసు విచారణను ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది.

## ఐసీజీ 50వ రైజింగ్ డేకు ముందస్తుగా ఎన్‌సీసీ క్యాడెట్లకు ప్రేరణాత్మక అనుభవం




**పోర్ట్ బ్లేర్:** భారత కోస్ట్ గార్డ్ 50వ రైజింగ్ డేకు ముందస్తు కార్యక్రమంగా, సీజీఏఈ (ఎస్‌వీపీ) ఆధ్వర్యంలో భారత కోస్ట్ గార్డ్ నౌకలు విజిట్, విశ్వస్త్ దేశవ్యాప్తంగా 17 ఎన్‌సీసీ డైరెక్టరేట్ల నుంచి వచ్చిన 180 మంది ఎన్‌సీసీ క్యాడెట్లకు ఆతిథ్యం ఇచ్చాయి. ఈ కార్యక్రమం జనవరి 19న జరిగింది. ఈ సందర్భంగా కోస్ట్ గార్డ్ ప్రాంతం (అండమాన్ & నికోబార్) కమాండర్, ఇన్‌స్పెక్టర్ జనరల్ నీరజ్ తివారి క్యాడెట్లతో పరస్పర సంభాషణ నిర్వహించారు. సముద్ర భద్రతలో కోస్ట్ గార్డ్ పాత్ర, సముద్ర ఆపరేషన్లు, నాయకత్వ లక్షణాలు, జట్టు పని ప్రాధాన్యం, ఐసీజీ విలువలు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సేవాభావం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. నౌకల సందర్శన ద్వారా యువతకు సముద్ర భద్రత ప్రాముఖ్యత, సాంకేతికత వినియోగం, బాధ్యతాయుత పౌరుడిగా దేశ నిర్మాణంలో తమ పాత్ర ఏమిటో స్పష్టత కలిగిందని అధికారులు తెలిపారు. ఈ అనుభవం దేశసేవ పట్ల క్యాడెట్లలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. దేశ భద్రత, యువత భాగస్వామ్యం అనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని కోస్ట్ గార్డ్ వర్గాలు వెల్లడించాయి. దేశం ముందుగా అనే భావనతో యువతను తీర్చిదిద్దడంలో ఈ కార్యక్రమం కీలకంగా నిలిచిందని అన్నారు.

# న్యూ వారియర్స్ స్పోర్ట్స్ క్లబ్ టీషర్టుల ఆవిష్కరణ....

**-క్రీడలకు చేయూతగా 51 మంది యువ క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ...**

**ఇల్లంతకుంట జనవరి 20 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం న్యూ వారియర్స్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువ క్రీడాకారులకు క్రీడా దుస్తుల



ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.గంగాధర క్షేత్రం వ్యవస్థాపకులు కీర్తిశేషులు మూగు దామోదర శర్మ జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు,ఉప సర్పంచ్ మూగు నాగరాజు శర్మ 51 మంది యువ క్రీడాకారులకు టీషర్టులు,లోయర్ ప్యాంట్లను ఆవిష్కరించి అందించారు.గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు యువతను శారీరకంగా దృఢంగా తయారుచేయడమే కాకుండా క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.గ్రామ స్థాయిలో క్రీడాకారులకు ప్రోత్సాహం అందితే భవిష్యత్తులో రాష్ట్ర,జాతీయ స్థాయిలో గ్రామీణ యువత ప్రతిభ చాటే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.న్యూ వారియర్స్ స్పోర్ట్స్ క్లబ్ ద్వారా యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం అభినందనీయమని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం.రాజు,వార్డు సభ్యులు మామిడి సుశీల,చేరాల వంశీ,అంతటి శ్రీకాంత్ పాల్గొన్నారు.అలాగే స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు కొట్టె వెంకన్న,ఎర్రోజు రవితేజ,దేవయ్య,మధు,నిఖిల్,మహేష్,బాబు,చొక్కాల వెంకటేష్,సన్నీ,రాజు,దాసు,మోజెస్,శ్రీకాంత్,జనార్దన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోడ్డు భద్రతపై రవాణా శాఖ కఠిన చర్యలు..

**-మండలంలో వాహనాల తనిఖీలు 6 వాహనాలపై కేసులు నమోదు...**

**ఇల్లంతకుంట,జనవరి 20 (మన వార్తా ప్రతినిధి);**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాలలో రవాణా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా




ఎంవీఐ వంశీధర్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ఇన్సూరెన్స్,టాక్సీలు చెల్లించి ఉండాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి,కార్లు నడిపేవారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వాడాలన్నారు.సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను,కాలం చెల్లిన వాహనాలను రోడ్లపై నడపరాదని హెచ్చరించారు.వ్యవసాయ అవసరాల కోసం అనుమతి పొందిన ట్రాక్టర్లను రవాణా పనులకు వినియోగించవద్దని సూచించారు.అలాగే ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.తనిఖీల సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించిన 6 వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ తనిఖీల్లో కానిస్టేబుల్ ప్రశాంత్‌తో పాటు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జంగంరెడ్డిపల్లిలో ఉపాధి హామీ పనుల ప్రారంభం..



**-గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పన లక్ష్యం...**

**ఇల్లంతకుంట,జనవరి 20 (మన వార్తా ప్రతినిధి);**ఇల్లంతకుంట మండలంలోని జంగంరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ పందుగ సునిత, ఉప సర్పంచ్ మల్లమారి శ్రీనివాస్ ప్రారంభించారు.గ్రామంలో అర్హులైన ప్రతి కూలీకి పని దొరికేలా చర్యలు తీసుకుంటామని,ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాభివృద్ధికి అవసరమైన పనులు చేపడుతున్నామని ఈ సందర్భంగా తెలిపారు.చేపట్టే పనులను నాణ్యతతో పూర్తి చేయడంతో పాటు కూలీలకు సమయానికి వేతనాలు అందేలా పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు.గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులు ప్రజలకు ఉపయోగపడేలా పారదర్శకంగా అమలు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కీర్తి సాయి,పందుగ సాహితి,పారిపల్లి శ్రీనివాస్ రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ రమతో పాటు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్యం గొప్ప అవకాశం

**-యూ కె ఎన్ జి ఓ,కృష్ణంరాజు కుటుంబ సభ్యులకు అభినందనలు....**

**-ఉచిత మెడికల్ క్యాంపులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు...**

**మధిర, జనవరి20(మనవార్త ):**షుగర్ వ్యాధిగ్రస్తులకు లండన్ నుంచి ప్రత్యేక వైద్యులు వచ్చి ఉచితంగా



వైద్య సహాయం చేయడం గొప్ప అవకాశం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం మధిర పట్టణంలో యూ కె స్వచ్ఛంద సంస్థ, కృష్ణంరాజు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కృష్ణంరాజు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.షుగర్ వ్యాధిగ్రస్తులకు కాళ్లకు సంబంధించిన వ్యాధి సోకిన విషయం కూడా ఆ రోగులకు తెలియదని పరీక్షలు చేయిస్తేనే తెలుస్తుందని,ఉచిత మెడికల్ క్యాంపు ద్వారా షుగర్ వ్యాధిగ్రస్తులు ముందే జాగ్రత్త పడే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రముఖ కథానాయకుడు కృష్ణంరాజు జన్మదినం సందర్భంగా ఉమ్మడి రాష్ట్రంలో వారి కుటుంబ సభ్యులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు. కృష్ణంరాజు కుమార్తె ప్రసీద చిన్ననాటి నుంచి సేవాభావంతో తన నాన్నగారి పేరిట సేవలు అందిస్తున్న ఆమెను అభినందిస్తున్నట్లు, దీవిస్తున్నట్లు తెలిపారు.సినీ నటుడు కృష్ణంరాజు కుటుంబంతో తమ కుటుంబానికి మంచి స్నేహబంధం ఉందని కృష్ణంరాజు కూతురు ప్రసీద తన కుమారుడు సూర్య విక్రమాదిత్య స్నేహితులు, ఆ స్నేహభావంతో మధిర నియోజకవర్గంలో పేదల కోసం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని కోరగా వారు వెంటనే అంగీకరించి ఇక్కడికి వచ్చి సేవలు అందించడం అభినందనీయం అన్నారు.ఈ నియోజకవర్గంలో పేదల సంఖ్య ఎక్కువగా ఉంది వారికి వైద్య సహాయం భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి విషయాలను ఈ క్యాంపు ద్వారా తెలియజేయడం ఆనందదాయకం అన్నారు.యునైటెడ్ కింగ్డమ్ లో ప్రసిద్ధ డాక్టర్ అయిన వేణు లండన్ నుంచి ఇక్కడికి వచ్చి సేవలందించడం గొప్ప విషయం అన్నారు. లండన్ వెళ్లి వేణు వద్దా చికిత్స చేయించుకోవాలంటే పెద్ద మొత్తంలో ఖర్చు, సమయం పడుతుంది కానీ వారు నేరుగా మధిరకు వచ్చి ఎటువంటి ఖర్చు లేకుండా సేవలు అందిస్తున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని,సూర్య విక్రమాదిత్య,కృష్ణంరాజు శ్రీమతి శ్యామలాదేవి, కృష్ణంరాజు కూతురు ప్రసీద తదితరులు పాల్గొన్నారు.

# సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన యువకుడు



**బెజ్జంకి, జనవరి 20(మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని దాచారం గ్రామానికి చెందిన పెసరు రాజమల్లు - రాజేశ్వరి కుమారుడు పెసరు రాజు (సిఐఎస్ఎఫ్ ) కేంద్ర పారిశ్రామిక రక్షణ దళం కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు.తన తల్లితండ్రులు కూరగాయలు విక్రయిస్తు కుటుంబాన్ని పోశిస్తున్నారు.తల్లితండ్రులు ఇతని కష్టాన్ని గుర్తించి 2020 నుండి ఉద్యోగ సాధన ప్రారంభించి, నిరంతరం కష్టపడుతూ ఈ సంవత్సరం ఉద్యోగం సాధించాడు.రాజు దేశ సేవకు ఏంపిక కావడం పట్ల తల్లితండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

# రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి



**-మధిర ఏ డి ఏ విజయచంద్ర....**

**మధిర, జనవరి 20(మనవార్త):**మధిర మండలంలోని దెందుకూరు,చిలుకూరు గ్రామంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను మధిర ఏ డి ఏ విజయ్ చంద్ర పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీ కచ్చితంగా చేసుకోవాలని సూచించారు.ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకున్న రైతులకు 11 అంకెల ఐడి జనరేట్ అవుతుంది అని ఈ ఐడి తోనే భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వ పథకాలు అయినా పిఎం కిసాన్, పీకేవీ వై,ఆర్ కె వి వై, ఎన్ ఎఫ్ ఎస్ ఎం,ఎన్ ఎఫ్ ఎన్ ఎం పథకాలు అమలవుతాయి అన్నారు.ఇప్పుడు రిజిస్టర్ చేసుకోకపోతే వారికి వచ్చే విడత పిఎం కిసాన్ నగదు ఆపివేయబడుతుందని చెప్పారు.అందువల్ల రైతులందరూ తప్పనిసరిగా ఈ ఫార్మర్ రిజిస్ట్రీని త్వరగా పూర్తి చేసుకోవాలని చెప్పారు.ఈ ఫార్మర్ రిజిస్ట్రీని ఎక్కడినుంచైనా చేసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందన్నారు.సొంత ఊర్లో కాకుండా బయట ఉన్నవారు దగ్గర్లో ఉన్న మీసేవ దగ్గరికి వెళ్లి ఆధార్ కార్డు చూపించి ఈ ఫార్మర్ రిజిస్ట్రీని చేసుకోవచ్చని చెప్పారు.ఊర్లో ఉన్న రైతులందరూ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గరికి వెళ్లి దీనిని చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సాయి దీక్షిత్, వ్యవసాయ విస్తరణ అధికారులు సుష్మ ప్రవళిక రైతులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి




**శ్రీరంగాపురం జనవరి 20 : (మన వార్త ప్రతినిధి)** శ్రీరంగాపురం మండల కేంద్రంలో రంగనాయక ఆటో యూనియన్ డ్రైవర్లు మంగళవారం ఆటో బంద్ పిలుపు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు బోల్లెద్దుల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఆటో డ్రైవర్లకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు ఇచ్చి ఆదుకుంటామని ఇంతవరకు ఆదుకోలేదని,ఇకనుంచి అయినా ప్రభుత్వం ఆటో డ్రైవర్స్ ఆదుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చింతల భాస్కర్,ఆటో డ్రైవర్స్ సూర్యవంశం రాజశేఖర్,వినోద్,రమేష్,నరేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక పట్టణంలోని మహిళలకు జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ చీరలను పంపిణీ



**సిద్దిపేట జిల్లా,జనవరి 20, మన వార్త ప్రతినిధి** ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడుతుందని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు.మంగళవారం దుబ్బాక ఐఓసీ లో ఇందిరా మహిళ శక్తి సంబరాల్లో భాగంగా దుబ్బాక పట్టణంలోని మహిళలకు జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రభుత్వం మహిళలను దృష్టిలో పెట్టుకొని వాళ్లు ఆర్థికంగా అభివృద్ధి చెందడశీ పెరిగేలా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. ఇదే ఐఓసీ కార్యాలయంలో గతంలో గ్రామీణ ప్రాంత మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేయడం జరిగిందని ఇప్పుడు దుబ్బాక పట్టణంలోని మహిళలకు 11105 చీరలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 26వేల కొత్త రేషన్ కార్డులను ఇవ్వడమే కాకుండా పాత రేషన్ కార్డుల్లో 79 వేల పేర్లను అదనంగా చేర్చి లబ్ధి చేకూర్చడం జరిగిందని అన్నారు. ఉచిత బస్ కార్యక్రమం ద్వారా కోట్లాది రూపాయల విలువైన ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారని తెలిపారు. సొంత ఇంటిలో నివసించాలనేది ప్రతి ఒక్కరి కల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో ఆ కల నెరవేరుతుందని తెలిపారు. ఇండ్లు లేని వారందరికీ సొంత ఇంటి అందించాలనేది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమని, దుబ్బాక నియోజకవర్గంలో మొదటి విడుదల 3500 ఇండ్లను మంజూరు చేయడం జరిగింది రానున్న ఏప్రిల్ నెలలో రెండో విడతలో మరో 3500 ఇండ్లను అర్హులైన వాళ్ల కి అందించడం జరుగుతుందని,జిల్లావ్యాప్తంగా 12,500 మంజూరు చేయడం జరిగిందని ఇప్పటికే 80 శాతం ఇండ్ల నిర్మాణం గ్రౌండింగ్ జరిగిందని ఆయా స్థాయిలో డబ్బులు కూడా వాళ్ల అకౌంట్లలో ప్రభుత్వం జమ చేసింది. జిల్లాలో రైతు భరోసా కింద 390 కోట్ల రైతుల ఖాతాలో జమ చేశారు.గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు గృహాలకు ఉచిత కరెంట్ ఇవ్వడం జరుగుతుంది.వడ్డీలేని రుణాలు దుబ్బాక పట్టణంలో 1 కోటి 26 లక్షల ఆయా గ్రూపులకు అందజేయడం జరిగింది. ఇందిరమ్మ చీరలు పంపిణీ పట్టణంలో 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరకు హర్హులే గ్రూపులో ఉన్న వాళ్లకి మాత్రమే ఇస్తారనే అపోహ వద్దని తెలిపారు.మీ వార్డుల వాళ్లుగా అర్హత గల ప్రతి మహిళలకు అధికారులు చీరల పంపిణీ లో చేస్తారని వార్డు మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.ప్రభుత్వం అందించే అన్ని పథకాలను స్వీకరించి మహిళలకు ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా లబ్ది పొందాలని తెలిపారు. అనంతరం అధికారులతో కలిసి మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, దుబ్బాక ఏఎంసి చైర్మన్ కొంగర రవి, అడిషనల్ డిఆర్డిఓ సుధీర్, పిడి మెప్మా హనుమంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్, తహసిల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి గుంతలో పడ్డ వాహనం



**కొడిమ్యాల:జనవరి 20 మన వార్త ప్రతినిధి**ఈరోజు సమయం ఉదయం 11:00 గంటల సమయంలో వరంగల్ జిల్లాకు చెందిన శివరాత్రి సురేష్ తన కుటుంబం తో సహా వేములవాడ దర్శనం కంప్లీట్ చేసుకుని కొండగట్టు దైవదర్శనానికి క్వాలిస్ వాహనం టూ-10-జ్-9283 లో వస్తుండగా, నాచుపల్లి గ్రామ శివారులోని బృందావన రిసార్ట్ దాటిన తర్వాత సురేష్ మరియు అతని కుటుంబ సభ్యులు ప్రయాణిస్తున్న క్వాలిస్ వాహనం ను సురేష్ బావ అయినా పల్లెపు రాజు నడుపుతూ ఉండగా, అయితే ఈ వాహనం తన ముందున్న వాహనాన్ని తప్పించే క్రమంలో ఈ క్వాలిస్ వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన గల చిన్న కెనాల్ లో బోల్తా పడినది. అయితే ఇట్టి సంఘటన లో ఈ వాహనంలో ప్రయాణిస్తున్నటువంటి సురేష్ మరియు అతని కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలు అయినవి, వీరిని చికిత్స నిమిత్తం జగిత్యాల లోని గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించడం అయినది. అయితే శివరాత్రి సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వాహనాన్ని అతివేగంగా, నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా నడిపిన పల్లెపు రాజు అను వ్యక్తిపై కొడిమ్యాల ఎస్ఐ సందీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఎన్నికల ఖర్చుల వివరాలు ఈనెల 24లోపు సమర్పించాలి



**-ఎంపీడీవో :కృష్ణ ప్రసాద్....**

**శంకరపట్నం:జనవరి20(మనవార్త ప్రతినిధి)** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా వార్డు మెంబర్లుగా పోటీ చేసిన,గెలిచిన ఓడిన వారు అందరూ ఈనెల 24వ తేదీ లోపు మండల పరిషత్ కార్యక్రమంలో కానీ ఆయా గ్రామ పంచాయతీలలో కానీ వారి యొక్క ఎన్నికల ఖర్చుల వివరాలను సమర్పించాలని ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ తెలిపారు.ఒకవేళ ఎన్నికల ఖర్చు సమర్పించక పోతే వారి వివరాలు అన్నీ తదుపరి చర్యల నిమిత్తం రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు పంపించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.కావున అందరూ సకాలంలో ఎన్నికల ఖర్చుల వివరాలు సమర్పించాలని కోరారు.

# కమిషనర్ ఆఫ్ పోలీస్ సిద్దిపేట ఆదేశానుసారం "అరైవ్ అలైవ్" రోడ్ సేఫ్టీ ప్రోగ్రాం



**-రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం...**

**సిద్దిపేట జిల్లా, జనవరి 20, మన వార్త ప్రతినిధి** కమిషనర్ ఆఫ్ పోలీస్ సిద్దిపేట ఆదేశానుసారం "అరైవ్ అలైవ్ " రోడ్ సేఫ్టీ ప్రోగ్రాం లో భాగంగా సిద్దిపేట ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ఉమేష్, సిబ్బందితో కలిసి సిద్దిపేట పట్టణంలోని విపంచి చౌరస్తా వద్ద వాహనదారులతో కలిసి ఫ్ల కార్డులు ప్రదర్శిస్తూ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ మధ్యకాలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎక్కువ శాతం మద్యం సేవించి వాహనలు నడపడం వలన జరిగిన ప్రమాదాలుగా గణాంకాలు చెబుతున్నాయి కావున మద్యం సేవించి వాహనాలు నడపకూడదు మీయొక్క కుటుంబాలను రోడ్డుపైన పడకుండా జాగ్రత్తగా ఉండాలని ప్రతి ఒక్కరూ తమ యొక్క విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సీట్ బెల్ట్ పెట్టుకోవాలి హెల్మెట్ ధరించాలి ప్రమాదరహిత తెలంగాణగా మన రాష్ట్రాన్ని దేశంలో ముందు స్థానంలో ఉంచాలని చెప్పడం జరిగింది. వాహనదారులు అందరితో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది.

మన వార్త
బుధవారం 21 జనవరి 2026
MANA VAARTHA


## ప్రభుత్వ ఆసుపత్రిలో ఐటీడీఏ పీవో తనిఖీ-గిరిజనులకు మెరుగైన వైద్యం అందాలి

**- గర్భిణీలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం...**
**- ప్రైవేట్ ల్యాబ్లకు పంపితే చర్యలు: బి రాహుల్, ఐ.ఏ.ఎస్...**


**భద్రాచలం, జనవరి 20. (మన వార్త ప్రతినిధి).**మారుమూల ఆదివాసీ గ్రామాల నుంచి వచ్చే నిరుపేద గిరిజనులకు ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్య సేవలు అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ డాక్టర్లకు ఆదేశించారు. మంగళవారం భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఆసుపత్రిలోని ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, గర్భిణీ స్త్రీల వార్డు, ఓపీ విభాగం, అల్ట్రాసౌండ్ గది, మందుల గది, స్టోర్ రూములను పరిశీలించారు. రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు.గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రసవం అనంతరం తల్లి, బిడ్డ ఇద్దరికీ పూర్తిస్థాయి చికిత్సలు అందించాలని సూచించారు. చలికాలంలో సీజనల్ వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలని తెలిపారు. రోగులను ప్రైవేట్ ల్యాబ్లకు పంపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆసుపత్రి ముందు అనుమతి లేని ప్రైవేట్ అంబులెన్స్లపై చర్యలు తీసుకోవాలని ఆర్టీవో అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ సైదులు, ఆర్టీవో అధికారి పుల్లయ్య, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## సుభాష్‌నగర్ కానాజిగూడ స్మశానవాటికల్లో మౌలిక వసతుల పరిశీలన

**-సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతాం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 20 మన వార్త :** వెంకటాపురం డివిజన్ పరిధిలోని సుభాష్‌నగర్, కానాజిగూడ స్మశానవాటికల్లో నెలకొన్న మౌలిక వసతుల లోటును పరిశీలించేందుకు మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి శుక్రవారం ప్రత్యక్షంగా పర్యటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ పరిసర కాలనీవాసులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.స్మశానవాటికలు ప్రజలకు అత్యంత అవసరమైన ప్రజా వసతులని, వాటిలో మౌలిక సదుపాయాలు సమర్థంగా ఉండాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు.సుభాష్ నగర్ స్మశానవాటికలో సమస్యలు సుభాష్‌నగర్ స్మశానవాటికలో బోర్‌వెల్ పనిచేయకపోవడం స్నానాల గదులు శిథిలావస్థకు చేరడం అంతర్గత రహదారులు దెబ్బతినడం వీధి దీపాల లేమి ప్రవేశ ద్వారం గేటు మరమ్మతుల అవసరం వంటి సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వీటన్నింటినీ పరిశీలించిన ఎమ్మెల్యే, అవసరమైన పనులు త్వరితగతిన చేపట్టాలని అధికారులకు సూచించారు. కానాజిగూడ స్మశానవాటికలో అభివృద్ధి అవసరం అలాగే కానాజిగూడ స్మశానవాటికలో స్నానాల గదుల నిర్మాణం హైమాస్ట్ ఐమాక్స్ స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు దహనవాటిక అభివృద్ధి వీధి దీపాలు సిట్టింగ్ బెంచీలు, షెడ్ నిర్మాణం కమాన్ ప్రవేశ ద్వారం నిర్మాణం తో పాటు ఇతర మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.సానుకూల స్పందన తెలిపిన ఎమ్మెల్యే స్థానికుల వినతులపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ,స్మశానవాటికల అభివృద్ధి పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం అని భరోసా ఇచ్చారు. సంబంధిత శాఖ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చూడాలని సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈ పరిశీలన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్,అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, లడ్డు నరేందర్ రెడ్డి, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, సురేష్ సంపత్, మోసిన్, పవన్, రేవంత్, అరుణ్ రావు, శ్రీనివాస్, శ్రీధర్, ప్రభాకర్ గౌడ్, జమ్మిదార్ ముత్యాలు, వంశీ, సదానందం, వీరేశం, వినయ్ శేఖర్, సాజిద్, భాస్కర్, వెంకయ్య, సయ్యద్ తో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.



## రాజకీయ వేధింపులే కాంగ్రెస్ పార్టీ ఏకైక అజెండాగా మారిపోయింది




**ములుగు జిల్లా జనవరి20 మన వార్త ప్రతినిధి** హరీష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు పంపడంపై మండిపడ్డ బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి పస లేదని, అది కేవలం రాజకీయ కక్ష సాధింపు అని సాక్షాత్తూ సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా చెప్పడమే కాకుండా కేసును కూడా కొట్టేసింది అత్యున్నత న్యాయస్థానం తీర్పుతోనే ఈ డ్రామా ముగిసిపోయినా, మళ్లీ హరీష్ రావుకి నోటీసులు ఇవ్వడం చూస్తుంటే రేవంత్ రెడ్డి సర్కార్ ఎంత దిగజారిందో అర్థమవుతోంది రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డికి బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణాన్ని ఈరోజు బయటపెట్టినందుకే, దాని నుంచి ప్రజల దృష్టిని మళ్లించే 'డైవర్షన్ పాలిటిక్స్' తప్ప మరొకటి కాదు కానీ విచారణల పేరుతో, నోటీసులతో ప్రతిపక్ష గొంతు నొక్కాలని చూస్తే అది మీ భ్రమ మాత్రమే మీరు ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా.. మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటాం, మిమ్మల్ని అడుగడుగునా ప్రశ్నిస్తూనే ఉంటాం.. ఇలాంటి చౌకబారు బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు – భూక్య జంపన్న

## తెలంగాణ ఉద్యమకారురాలు డోలి కృష్ణవేణి ప్రథమ వర్ధంతికి ఘన నివాళులు

**-ఆమె త్యాగాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 20 మన వార్త :** తెలంగాణ ఉద్యమకారురాలు డోలి కృష్ణవేణి ప్రథమ వర్ధంతి సందర్భంగా అల్వాల్ తెలంగాణ తల్లి సెంటర్ సమీపంలో నిర్వహించిన నివాళుల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై, కృష్ణవేణి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో కృష్ణవేణి పాత్ర అనన్యసాధారణమని కొనియాడారు. రాష్ట్ర సాధన కోసం ఆమె అంకితభావంతో చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని, ఉద్యమ కాలంలో ఆమె చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో కృష్ణవేణి క్రియాశీలకంగా పాల్గొని, ఎన్నో కష్టనష్టాలను భరిస్తూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఆమె చేసిన త్యాగాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణవేణి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ నివాళుల కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి,సబిత అనిల్ కిషోర్ గౌడ్, కీర్తిశేషులు డోలి కృష్ణవేణి భర్త డోలి సుధీర్, జేఏసీ నాయకులు సురేందర్ రెడ్డి, పుట్నాల కృష్ణ, తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కృష్ణవేణికి నివాళులు అర్పించారు.




## మున్సిపల్ కార్యాలయం ముందు బిజెపి నాయకుల ధర్నా...



**రామయంపేట జనవరి 20 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మున్సిపాలిటీలో సుమారు రెండు కోట్ల వరకు అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ బిజెపి పట్టణ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ చెత్తబుట్టల కొనుగోలు,చెత్త సేకరించే వాహనాలు,కొడవల్ల కొనుగోలు, దోమల నివారణ మందుల కొనుగోలు తదితర వాటిపై భారీగా అక్రమాలు జరిగాయని బిజెపి నాయకులు ఆరోపించారు, కలెక్టర్ వెంటనే స్పందించి అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు, మున్సిపల్ కార్యాలయంలో సుమారు రెండు కోట్ల వరకు అక్రమాలు జరిగాయని అక్రమాలకు పాల్పడ్డ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని మున్సిపల్ ఎన్నికలలోపే అధికారులపై చర్యలు తీసుకోకపోతే జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఇబ్బందులు ఎదురవుతాయని వారు వాపోయారు, రాబోయే మున్సిపల్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించి రామాయంపేట పట్టణ అభివృద్ధికి సహకరించాలని వారు ప్రజలను కోరారు, ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, జిల్లా నాయకులు శంకర్ గౌడ్,, అక్కన్నపేట సర్పంచ్ యాదగిరి, చింతల శేఖర్, వెలుముల రమేష్, దయానంద రెడ్డి, భానుచందర్, నక్క సిద్ధిరాములు, మహిళా మోర్చా నాయకురాలు లావణ్య, శ్రీరామ్ ముత్తయ్య, అనిల్, దామోదర్ రావు,


## మాజీ కార్పొరేటర్ బద్దం పుష్పలత రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు



**-కుటుంబానికి అండగా ఉంటాం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మన వార్త :** మల్కాజ్గిరి వినాయక్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి బద్దం పుష్పలత రెడ్డి తండ్రి బి. వెంకట్ రెడ్డి స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి నివాసానికి వెళ్లి వెంకట్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వెంకట్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,బద్దం పుష్పలత రెడ్డికి మరియు కుటుంబానికి పార్టీ తరఫున, వ్యక్తిగతంగా తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.వెంకట్ రెడ్డి మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులు ఈ విషాదాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలని కోరారు. వారి కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు ఎప్పటికీ అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ నివాళుల కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, బద్దం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, మురుగేష్, డోలి రమేష్, సునీత, రాము యాదవ్, నరేందర్ రెడ్డి, శోభన్, శరణగిరి, ఫరీద్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని వెంకట్ రెడ్డికి నివాళులు అర్పించారు.

## అల్వాల్‌లో ఎంపైర్ మల్టీకుయిజిన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ఘన ప్రారంభం



**-మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు చేతుల మీదుగా ప్రారంభం....**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 20 మన వార్త** : అల్వాల్ సర్కిల్‌లోని ఇందిరాగాంధీ స్టాచ్యూ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంపైర్ (EMPIRE) మల్టీకుయిజిన్ ఫ్యామిలీ రెస్టారెంట్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ప్రజల సందడి, అతిథుల హాజరుతో ఈ కార్యక్రమం పండుగ వాతావరణంలో నిర్వహించబడింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు మరియు కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి రెస్టారెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం వారు రెస్టారెంట్‌ను పరిశీలించి, వంటకాల నాణ్యత, పరిశుభ్రత, సదుపాయాలపై నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, అల్వాల్ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన మరియు పరిశుభ్రమైన ఆహారం అందించే రెస్టారెంట్ల అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. అలాంటి అవసరాన్ని తీర్చే దిశగా ఎంపైర్ మల్టీకుయిజిన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. రెస్టారెంట్ యాజమాన్యం నాణ్యత, హైజీన్‌కు ప్రాధాన్యం ఇస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందాలని ఆకాంక్షించారు.రెస్టారెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ రెస్టారెంట్‌లో ఇరానీ చాయ్, మండీ, బిర్యానీ, చైనీస్ వంటకాలు, టాండూరీ గ్రిల్, షవర్మా వంటి విభిన్న రుచుల వంటకాలు ఒకే చోట అందుబాటులో ఉంచామని తెలిపారు. అన్ని వయస్సుల వారు ఆస్వాదించేలా మెనూను ప్రత్యేకంగా రూపొందించామని వెల్లడించారు.ఈ సందర్భంగా రెస్టారెంట్ యాజమాన్యులు కిషన్, సమత మాట్లాడుతూ, తమ రెస్టారెంట్‌లో వినియోగదారులకు నాణ్యమైన, రుచికరమైన మరియు పరిశుభ్రమైన ఆహారం అందించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి వంటకం తాజా ముడి సరుకులతో, హైజీన్ ప్రమాణాలను కట్టుదిట్టంగా పాటిస్తూ తయారు చేస్తామని పేర్కొన్నారు.కుటుంబ సమేతంగా భోజనం చేసే వారికి అనుకూలంగా విశాలమైన సీటింగ్ సౌకర్యాలు, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించామని, సరసమైన ధరలకే ఉత్తమ సేవలు అందించనున్నట్లు వారు తెలిపారు. అల్వాల్ ప్రాంత ప్రజల ఆదరణతో తమ రెస్టారెంట్‌ను మరింత విజయవంతంగా నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వ్యాపారవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రెస్టారెంట్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపైర్ మల్టీకుయిజిన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభంతో అల్వాల్ ప్రాంత భోజన ప్రియులకు మరింత విస్తృతమైన ఎంపిక అందుబాటులోకి వచ్చిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## ఆలయ అభివృద్ధికి 5 లక్షల విరాళం అందజేసిన ఎమ్మెల్యే...



**పెబ్బేరు.జనవరి20 (మన వార్త ప్రతినిధి)**పెబ్బేరు పట్టణంలో చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా జరుగుతున్న వేడుకల్లో భాగంగా మంగళవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చౌడేశ్వరి తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అన్నారు.పట్టణంలో భక్తి ఆధ్యాత్మికత వివిధ భక్తి కళారూపాలు,తమ మనస్సుకు ఎంతో ఆహ్లాదాన్ని ఎంతో భక్తితత్వాన్ని కలిగించాయని అన్నారు.300 సంవత్సరాల క్రితమే పెబ్బేరు పట్టణానికి గుర్తింపు ఉందని గొప్ప చరిత్ర గల పట్టణం పెబ్బేరు పట్టణమేనని అన్నారు.తదనంతరం ఆలయ అభివృద్ధి కోసం 5లక్షల రూపాయలు విరాళాన్ని అందజేశారు. బండలాగుడు పోటీల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే...వేణుగోపాల స్వామి రథోత్సవం సందర్భంగా పెబ్బేరు పట్టణం చెలిమిల్లలో నిర్వహించిన అంతర్రాష్ట్ర వృషభరాజ బండలాగుడి పోటీల కార్యక్రమంలో పాల్గొని ఉదయం మొదటి పోటీని ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల్లో వృషభరాజ బండలాగుడు పోటీలు ఎంతో ఉత్సాహంగా కొనసాగుతాయని ప్రత్యేక శ్రద్ధతో వృషభ రాజుల పోషణ చేస్తున్న వారందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు.పోటీలలో గెలుపు ఓటములు సహజమని ఎవరు ఎలాంటి నిరుత్సాహానికి గురి కాకుండా ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి,ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వెంకట్రాములు,నాయకులు రంజిత్ కుమార్,దయాకర్ రెడ్డి,యుగేందర్ రెడ్డి,రాములు యాదవ్, శ్రీరంగాపురం వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డిచర్ల శ్రీహరి నాగరాజు,జైపాల్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి,వెంకటరమణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం సమ్మక్క సారలమ్మ ప్రసాద పోస్టర్ ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు

**– ఇంటి వద్దకే సమ్మక్క సారలమ్మ ప్రసాదం టీజీఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ ప్రత్యేక సేవలు...**



**భద్రాచలం, జనవరి 20. ( మన వార్త ప్రతినిధి).**దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు సంబంధించిన ప్రసాద పోస్టర్‌ను భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు గురువారం ప్రారంభించారు. ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు హాజరై అమ్మవార్లకు తమ మొక్కులు చెల్లించి ప్రసాదంగా బెల్లం (బంగారం)ను స్వీకరిస్తుంటారు. అయితే జాతర సమయంలో ఏర్పడే అధిక రద్దీ కారణంగా మేడారానికి వెళ్లలేని భక్తుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ సేవల ద్వారా భక్తులు కేవలం రూ.299 చెల్లించి అమ్మవార్ల ప్రసాదంతో పాటు పసుపు, కుంకుమ, దేవతల ఫోటోను తమ ఇంటి వద్దకే పొందవచ్చని అధికారులు తెలిపారు. ప్రసాదం కోసం టీజీఎస్ఆర్టిసి వెబ్‌సైట్‌లో లేదా సమీప బస్టాండ్‌లలోని కార్గో కౌంటర్ల వద్ద బుకింగ్ చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డిపో మేనేజర్ జంగయ్య, అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, టీజీఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ మార్కెటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.
బుకింగ్ కోసం సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 9154298586.

## పెబ్బేరు లో మారుమోగిన అమ్మవారి నామస్మరణ



**పెబ్బేరు. జనవరి 20 ( మన వార్త ప్రతినిధి)**పెబ్బేర్ మున్సిపల్ కేంద్రంలో కొలువైన చౌడేశ్వరిదేవి అమ్మ వారిని మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పురాతన కాలం నుంచి గ్రామదేవతగా భక్తుల పాలిట కొంగు బంగారమైన ప్రతి ఏటా జరిగే జాతరకు వేలాది మందితో అంగరంగ వైభవంగా జరిగే జాతరగా చౌడేశ్వరిదేవి జాతర అని,చుట్టుపక్కల మండలాల వారే కాకుండా హైదరాబాద్ తదితర ప్రాంతాల వారు భారీగా తరలి వస్తారు. మూడు రోజుల పాటు జాతర మండల కేంద్రం పండగ వాతావరణం ఏర్పడింది అని అన్నారు జాతర లో వివిధ స్టాల్ ను సందర్శించి, చిన్నారులను ఆడపడుచులను ఆప్యాయంగా పలకరించి వారితో ఫోటోలు దిగారు కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు వనం రాములు దిలీప్ రెడ్డి నాయకులు కర్రె స్వామి రాజశేఖర్. పార్వతి ఎల్లయ్య శ్యామలమన్యంఎల్లా రెడ్డి. వేణు. సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్ పబ్బ శేఖర్ గౌడ్ గోనెల సహదేవుడుసాయి రెడ్డి గోవర్ధన్ రెడ్డి యాదగిరి గౌడ్ భారతి జ్యోతి సంతోష్ రాముడు పవన్ అఖిల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## స్నేహిత కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన



**శంకరపట్నం:జనవరి20(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలంలోని మెట్పల్లి,మొలంగూర్ ప్రాథమిక పాఠశాలల్లో స్నేహిత కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ మనోచిత్ర,ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మ,మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత,సీసీ సరిత, ఏఈఓలు హాజరై విద్యార్థులకు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలని,అవసరం లేని సమయంలో మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలన్నారు,తెలియని వ్యక్తులతో మాట్లాడకుండా వ్యక్తిగత భద్రతపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే మంచి ఆరోగ్యం కోసం సమతుల్య ఆహారం ఎంతో ముఖ్యమని పోషకాహారం తీసుకోవడం వల్ల శారీరకంగా మరియు మానసికంగా,బలంగా ఎదుగుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,ఏఎన్ఎంలు,అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేసిన ఉపసర్పంచ్..




**శంకరపట్నం:జనవరి20(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి గ్రామ ఉప సర్పంచ్ దండు రాజేష్ బియ్యం అందజేసి ఉదారతను చాటుకున్నాడు. మొలంగూర్ గ్రామానికి చెందిన కొండ్ర అశోక్ అందుడు,నిరుపేద కావడంతో బియ్యం అందజేసినట్లు రాజేష్ తెలిపాడు. తన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించాడు. ఆయన వెంట టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు మోరె గణేష్,మోరె అజెయ్,శ్రీకాంత్,రాజు,సదయ్య తదితరులు ఉన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటించి సురక్షితంగా ఇంటికి చేరాలి



**సిద్దిపేట జిల్లా, జనవరి 20, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా, నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో రోడ్డు భద్రతపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్ పేట్ ఎస్ఐ వివేక్, పాల్గొని వాహనదారులకు రోడ్డు నిబంధనలపై కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ వివేక్, మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించి క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీసులు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించి, సిద్దిపేటను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేసిన వారవుతారని హెచ్చరించారు. గ్రామీణ రోడ్లపై అతివేగంతో వెళ్లడం, ఓవర్‌లోడింగ్‌తో ప్రయాణించడం వల్ల అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ నియంత్రణ పాటించాలని కోరారు. తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, ఒకవేళ మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక పోలీస్ సిబ్బంది, వాహనదారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాల నడిపిన వారికి జరిమానా



**శంకరపట్నం:జనవరి20(మనవార్త ప్రతినిధి)**ఇటీవల కాలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 13మంది వ్యక్తులను హుజురాబాద్ స్పెషల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ ఎదుట హాజరుపరచగా,వారికి మొత్తం రూ.33వేల జరిమానా విధించడం జరిగిందని కేశవపట్నం ఎస్ఐ కట్కూరి శేఖర్ రెడ్డి తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని,ఇది తమ ప్రాణాలకు మరియు ఇతరుల ప్రాణాలకు ప్రమాదకరమని తెలియజేశారు. అలాగే వాహనాలు నడిపే ప్రతి వ్యక్తి తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్,రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్,ఇన్సూరెన్స్,పొల్యూషన్ సర్టిఫికెట్ వంటి అన్ని చెల్లుబాటు అయ్యే వాహన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మద్యం సేవించి వాహనాన్ని నడిపిన 5 మందికి 50,500/- రూపాయల జరిమానా

**-డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 02 ఇద్దరికీ ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున 10,000 రూపాయల జరిమానా...**
**-మొత్తం జరిమానా డబ్బులు ₹60,500/-**
**-మద్యం సేవించి వాహనాలు నడపవద్దు...**
**-డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవదు...**



**సిద్దిపేట జిల్లా, జనవరి 20, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 07 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగ మంగళవారం సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి, ముందు హాజరుపరచగా విచారణ చేసి 05 మందికి ₹50,500/- రూపాయల జరిమాన విధించారు"డ్రైవింగ్ లైసెన్సేని 02 గురికి 10 వేల జరిమానా విధించారు"ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడ్డ వాళ్ల కి పదివేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు.

## మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి



**-రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని...**

**మంచిర్యాల, జనవరి 20 (మన వార్త ప్రతినిధి):**మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి టికె శ్రీదేవి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, పిఓ, ఓపిఓ లకు శిక్షణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 34 వార్డులు, చెన్నూరు మున్సిపల్ పరిధిలో 18 వార్డులు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 22 వార్డులు, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 15 వార్డులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పిఓలు, ఓపిఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిరాగ్ పల్లిలో మిస్సింగ్ కేసు నమోదు



**జహీరాబాద్, జనవరి 20 (మన వార్త):** చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఓ వ్యక్తి మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కె రాజేందర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం జహీరాబాద్ నియోజకవర్గం ముగుడం పల్లి మండలం చిరాగ్ పల్లి గ్రామానికి చెందిన బౌగి సురేశ్ (42) తండ్రి రాంచందర్ ఈ నెల 20 వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో, జహీరాబాద్ ధాబా లో పనికి వెళుతున్నానని చెప్పి వెళ్ళి ఇంటికి తిరిగి రాలేదు. ఇట్టి విషయమై రాంచందర్ భార్య భౌగి సునీత ఫిర్యాదు ఇవ్వగా, చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించనైనది అని ఎస్ఐ పేర్కొన్నారు. వ్యక్తి చామన చాయ రంగు కలిగి యుండి, ప్యాంటు, షర్టు ధరించాడని, అతని ఆచూకీ తెలిసినవారు 8712661849, 8712656766 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.


## జనవరి 23న ఇన్నోవేషన్ పంచాయత్




**-తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ సిఈఓ మెరాజ్ ఫహీం...**

**మంచిర్యాల, జనవరి 20 (మన వార్త ప్రతినిధి):**రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలు, అంకురాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్న తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ జనవరి 23న కరీంనగర్ లో ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ సిఈఓ మెరాజ్ ఫహీం ప్రకటనలో తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులను ఉద్దేశించి జనవరి 23వ తేదీ ఉదయం 10 గంటలకు కరీంనగర్ పట్టణంలోని ఐటి టవర్ లో నిర్వహించడం జరుగుతుందని, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల, మంచిర్యాల, భూపాలపల్లి, సిద్దిపేట, కరీంనగర్ జిల్లాల నుండి ఆవిష్కర్తలను, వ్యవస్థాపకులను ఈ కార్యక్రమం ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఆవిష్కర్తలకు, వారికి అవసరమైన తోడ్పాటుకు మధ్య ఉన్న భౌగోళిక దూరాన్ని తగ్గించడానికి ఈ వేదిక రూపొందించడం జరిగిందని, తమ ఆలోచన, ఆవిష్కరణ, పారిశ్రామిక ప్రయాణం గురించి సందేహాలు ఉన్న ఏ వ్యక్తికైనా, రాష్ట్రంలోని వ్యవస్థాపక నిపుణుల నుండి వ్యక్తిగత, మార్గదర్శకత్వం, సలహాలు పొందేందుకు ఇది ఒక గొప్ప అవకాశం అని తెలిపారు. రాష్ట్ర రాజధాని వెలుపల ఉన్న వ్యవస్థాపకులు, ఆవిష్కర్తలకు వనరులు సమానంగా అందుబాటులో ఉండేలా, తక్షణ, స్పష్టమైన సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. నిపుణులతో నేరుగా చర్చించి, వ్యాపారం, సాంకేతిక సవాళ్లను అక్కడికక్కడే పరిష్కరించడానికి మార్గదర్శకత్వం, ఆలోచన ధ్రువీకరణ, నమూనా అభివృద్ధి, వ్యాపారాన్ని విస్తరించే ప్రక్రియపై సలహాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, ఇంక్యుబేషన్ సహాయాన్ని నేరుగా పొందడానికి కనెక్షన్లను సులభతరం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆవిష్కర్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## చేగుంటలో ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ ప్రత్యేక పూజలు...



**చేగుంట,జనవరి20: ( మన వార్త ప్రతినిధి)** వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన చేగుంటలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అమ్మవారికి అభిషేకం సామూహిక కుంకుమార్చన, ఆంజనేయ స్వామికి, నగరేశ్వర స్వామికి అభిషేకాలు ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయంలో సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సామూహిక కుంకుమార్చన, అభిషేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని అమ్మవారి కృపా కటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలతో పాటు పరిసర ప్రాంత సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయ కమిటీ నిర్వాహకులు తొడుపునూరి నగేష్, రాజేశ్వర్ సార్ తడుపునూరి హనుమయ్య ఎల్దీ బాలేశం, మాశెట్టి నాగభూషణం, అయిత పరంజ్యోతి, మంచి కట్ల శ్రీనివాస్, అయితే రఘురాములు,పబ్బ నగేష్,కాచం చందు, మిరపకాయల వెంకటేశం, ఎర్రం శంకర్,ఎన్ శ్రీనివాస్, టి శ్రీనివాస్,తొడుపునూరి నర్సింలు, గణేష్,మహేష్, పూర్ణచందర్, గోలి గురుమూర్తి, నర్సింలు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకులాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ




**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, జనవరి 20 (మన వార్త ప్రతినిధి):** జిల్లాలోని మైనారిటీ గురుకుల విద్యాసంస్థలలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో గురుకుల విద్య సంస్థలలో ప్రవేశాలకు సంబంధించిన గోడ ప్రతులను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మైనారిటీ గురుకుల విద్యా సంస్థలలో 5వ తరగతి నుండి ఇంటర్ ప్రథమ సంవత్సరం వరకు ప్రవేశాల కొరకు మైనారిటీ విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు ఆన్ లైన్ లో tgmreistelangana.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు పొందవచ్చని, వివరాల కొరకు కంట్రోల్ రూమ్ నం. 7331170790 లో సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలోని మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు ఎండి తాహేరుద్దీన్, అకాడమీ సమన్వయకర్త రిజ్వాన్, మంచిర్యాల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ మందపెల్లి సంధ్య, చెన్నూరు పాఠశాల ప్రిన్సిపల్ గోపి, కళాశాల ప్రిన్సిపల్ సమ్మయ్య, బెల్లంపల్లి ప్రిన్సిపల్ నీలు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలి

**-రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ....**

**రాజన్న సిరిసిల్ల, జనవరి - 20 (మన వార్త)** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను పారదర్శకంగా



నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు మంగళవారం శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన హ్యాండ్ బుక్ (కర దీపిక) ను చదువుకుని సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు. ఏహౌ సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే మున్సిపల్ కార్యాలయాన్ని ఎంపిక చేసుకుని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఎస్ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో విధులు నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. శిక్షణ తరగతుల్లో సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, మాస్టర్ ట్రెయినర్లు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ కు అన్ని వసతులు కల్పించాలి

**-నీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉండవద్దు....**

**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్...**

**-వివిధ శాఖల అధికారులతో సమీక్ష.....**

**రాజన్న సిరిసిల్ల, జనవరి - 20 (మన వార్త)** రానున్న రంజాన్ పండుగకు ప్రణాళిక ప్రకారం అన్ని వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. రంజాన్ సందర్భంగా జిల్లాలోని వివిధ శాఖల



అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసులతో జిల్లాలోని అన్ని మసీద్ కమిటీల అధ్యక్షులు, మైనార్టీ సంఘం ప్రతినిధులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. రానున్న రంజాన్ సందర్భంగా జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని అన్ని మసీద్ లు, ఈద్గాల వద్ద ప్రతి రోజు తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, నిత్యం పారిశుధ్య పనులు చేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని మున్సిపల్, గ్రామపంచాయతీ, సెస్ అధికారులను ఆదేశించారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖా ఆద్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, ఆర్ అండ్ బీ, పంచాయత్ రాజ్ శాఖ అధికారులు కావాల్సిన మరమ్మతు, అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ ఆద్వర్యంలో రేషన్ సరుకులు, సిలిండర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ముస్లింలకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ కోసం ముందస్తుగా సమావేశం నిర్వహించిన అధికారులకు మైనార్టీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. కబ్రస్తాన్లలో భారీ వృక్షాలను తొలగించాలని, పరిసరాలు శుభ్రం చేయాలని, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, సిరిసిల్లలో స్లాటర్ హౌస్ నిర్మించాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల సమాచారం అందించాలని పలు మసీద్ కమిటీల అధ్యక్షులు కోరారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి భారతి తదితరులు పాల్గొన్నారు.

# రెండు గొర్రెలు అపహరణ అదునుచూసి ఎత్తుకెల్తున్న దుండగులు..

**శంకరపట్నం:జనవరి20(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన అడితం పోచాలు కు చెందిన 2 గొర్రెలు సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు మంగళవారం కేశవపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ,,ఇంటి వద్ద గొర్ల కొట్టానికి అమర్చిన తడకలను విరగొట్టి రెండు గొర్లను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లాలరని బోరున విలపించాడు. వాటి విలువ 30 వేలు ఉంటుందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు

# అంగన్వాడి వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ సంకల్పం...

**-అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల ఆరోగ్యం,పోషణ, విద్యకు పునాది...**

**-రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 20** అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల



ఆరోగ్యం , పోషణ , విద్యకు పునాదిగా నిలుస్తాయని అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నూతన అంగన్వాడి భవనాలు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర రోడ్లు , భవనాలు , సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెడ్డి అన్నారు. మంగళవారం రోజు యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామంలో సైదాపురం 1, సైదాపురం 2 అంగన్వాడీ కేంద్రాల భవనాలు ఎస్డియఫ్ , డిఎంయఫ్ నిధులతో ఒక్కొక్క కేంద్రానికి 15 లక్షల చొప్పున భవనాలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , జిల్లా కలెక్టర్ హనుమంతరావు లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు వడ్డీలేని రుణాలు...

**-రాష్ట్ర రోడ్లు , భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 20** మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు స్వయం




సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం రోజు ఆలేరు మండల కేంద్రంలో వై.యస్.యన్ గార్డెన్స్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య , జిల్లా కలెక్టర్ హనుమంతరావు లతో కలిసి వడ్డీ లేని ఋణాల చెక్కును పంపిణీ పంపిణీ చేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పధకాలను అమలు చేస్తుందని అందులో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ధృఢ సంకల్పంతో గత రెండు సంవత్సరాల నుండి మెప్మా ద్వారా స్త్రీ శక్తి , స్త్రీల యొక్క ఆర్థిక బలోపేతానికి కొరకై కృషి చేయుచూ ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో బాగంగా 375 మహిళా సంఘాలకు రూ. 78,87,160 /- లు వడ్డీ లేని రుణాల చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వివిధ బ్యాంకులు , స్త్రీ నిధి వారి సహకారముతో 179 సంఘాలకు రూ. 15,29,00,000/- లు బ్యాంకు లింకేజీ చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేయడం జరిగింది. ఆలేరు మున్సిపాలిటీలొ 176 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలోని 1065 వీధి వ్యాపారులను గుర్తించి వారికి రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కావున మహిళా సంఘ సభ్యులు ప్రభుత్వం అందించిన లోన్లను సద్వి ని యోగం చేసుకొని అభివృద్ధి పధంలో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం...

**-ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు...**

**-రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 20** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర రోడ్లు , భవనాలు



సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం రోజు ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా..మెప్మా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాలు యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మి నరసింహా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య , జిల్లా కలెక్టర్ హనుమంత రావు , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లతో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన గావించి యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో గల స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ. 98,23,458 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాల చెక్కును అందజేశారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టామన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని ప్రవేశ పెట్టిందని రాష్ట్రంలో 265 కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణం చేసినట్లు అందుకు గాను ప్రభుత్వం 10 వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ధనిక కుటుంబ సభ్యులు ఏ బియ్యం అయితే తింటున్నారో అవే సన్న బియ్యం ప్రతి పేద ప్రజలు కడుపు నిండా అన్నం తినాలనే లక్ష్యంతో మనిషికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నామని అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో అర్హులైన 16,152 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో మహిళలు ఆర్థికంగా , బలోపేతం చేయడం కోసం పెట్రోల్ బంకులు కూడా మహిళల పేరున ఇస్తున్నామన్నారు. ప్రతి పేద వారు సొంత ఇంట్లో ఉండాలనే గొప్ప లక్ష్యంతో ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కు గాను వివిధ బ్యాంకులు , శ్రీనిధి వారి సహకారంతో 87 సంఘాలకు రూ. 12,73,00,000 బ్యాంకు లింకేజి చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు , స్వయం సహాయక సంఘాల సభ్యులు , మెప్మా , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**మందమర్రి, జనవరి 20 (మన వార్త ప్రతినిధి):** జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం 2026 వార్షిక క్యాలెండర్ ను పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో సంఘం నాయకుడు కొంగల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా



నాయకులు మాట్లాడుతూ, రెడ్డి సంక్షేమ సంఘం 2026 వార్షిక క్యాలెండర్ ను పట్టణంలో విడుదల చేయడం ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన రెడ్డి కుల బాంధవులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రెడ్డి సంక్షేమ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని, ప్రస్తుతం ఓసీలకు అమలవుతున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై రెడ్డి బాంధవులు అందరూ ఐక్యంగా ఉండి, విమర్శలను వెనక్కి తీసుకునేలా చేయాలని కోరారు. రెడ్డి కుల బాంధవులందరూ ఐక్యంగా ఉండి, సంఘాన్ని బలోపేతం చేయడమే కాకుండా సంఘంలోని నిరుపేద సభ్యులకు చేయూతనివ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరహరి శ్రీధర్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ కొంగల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షుడు మద్దుల మనోహర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు రాజబాబు రెడ్డి, వెంకట్ రెడ్డి, సలహాదారుడు పోతారెడ్డి సదాశివ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి రాగిడి రాంరెడ్డి, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, కే వెంకట్ రెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి లు పాల్గొన్నారు.

# నృత్య పోటీలో మోడల్ విద్యార్థుల ప్రతిభ



**మందమర్రి, జనవరి 20 (మన వార్త ప్రతినిధి):** జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో జనవరి 11న శ్రీ సాయి నాట్య కళా నిలయం ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య పోటీల్లో పట్టణానికి చెందిన ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి, ప్రథమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్ మాట్లాడుతూ, మోడల్ పాఠశాల విద్యార్థులు ఈ నృత్య పోటీల్లో జానపద సీనియర్ విభాగంలో చక్కని ప్రదర్శన కనబరిచి, ప్రథమ స్థానం సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, డ్యాన్స్ మాస్టర్ ఆరిఫ్ ను పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

## నేడు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ హాజరుకానున్న ఎమ్మెల్యే....



**చిన్న శంకరంపేట జనవరి 20 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 46 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కులతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన 28 మంది లబ్ధిదారులకు సంబంధించిన చెక్కులను మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ చేతుల మీదుగా అందజేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సత్యనారాయణ తెలిపారు. చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం లబ్ధిదారులకు చెక్కులను అందించడం జరుగుతుందని మండలంలోని సర్పంచులు మాజీ ఎంపీటీసీలు లబ్ధిదారులు హాజరు కావాలని ఆయన తెలిపారు.

# స్వర్ణగిరీశున్ని దర్శించుకున్న భువనగిరి ఎమ్మెల్యే...



**-కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 20** తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని మంగళవారం రోజు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి దర్శించు కున్నారు. ముందుగా ఆయన స్వామివారి పాదాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ మానేపల్లి మురళీకృష్ణ ఆలయ అర్చకులు భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్ని మొక్కలు చెల్లించుకున్నారు అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదాన్ని చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం భారతదేశంలోనే ఎక్కడా లేనివిధంగా స్వర్ణగిరి ఆలయ ప్రాంగణంలో కోలువు ధీరి ఉన్న జల నారాయణుడికి ప్రత్యేక పూజలు చేసి మంగళహారథులను సమర్పించారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతురాల కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి. జనవరి. 20. మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి మండలంలోని గుండూర్ గ్రామానికిచెందినతుప్పలమల్లమ్మఅనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామబిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు & మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మికసంఘంఅధ్యక్షుడుసూర్యప్రకాష్ రావు,బిఆర్ఎస్ నాయకులు భూపాల్ రెడ్డి,బండిలక్ష్మయ్య,నాగయ్య,నాగేంద్రం,రాజేందర్, సత్యనారాయణ జానీ, పోతనపల్లి కృష్ణయ్య,నంబి కృష్ణయ్య, మెంటబీరప్ప, పోత్రపల్లి శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## మేడారం పాలకమండలిలో నేతకానీలకు చోటు కల్పించడం హర్షణీయం



**-నేతకాని సంఘం మంగపేట మండల అధ్యక్షులు జాడి సాంబశివరావు...**

**ములుగు జనవరి 20 మనవార్త** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం జాతరను ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఘనంగా నిర్వహించడంతోపాటు పాలక మండలిని కూడా ప్రభుత్వం నియమిస్తుంది. ఈ సంవత్సరం నియమించిన మేడారం పాలకమండలిలో కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన జనగాం గంగ లక్ష్మి అను మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్స్ సభ్యురాలుగా నియమించినందుకు ప్రభుత్వానికి నేతకాని కుల సంఘం ద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం,అదేవిధంగా మరెన్నో రాజకీయ పదవులలో, నామినేట్ పదవులలో నేతకాన్ని కులుస్తులకు చోటు కలిపించాలని పత్రికా మిత్రుల ద్వారా ప్రభుత్వాన్ని కోరుచున్నాము. అలాగే నేతకాని మిత్రులు అన్ని రంగాలలో రాణించి మన నేతకాని కులానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## నేషనల్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ లో తెలంగాణ జూనియర్ బాలికల జట్టు అద్భుతమైన ప్రతిభ



**సిద్దిపేట జిల్లా, జనవరి 20, మన వార్త ప్రతినిధి** రాయ్‌పూర్‌లో నిర్వహించిన 45వ జూనియర్ నేషనల్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ లో తెలంగాణ జూనియర్ బాలికల జట్టు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి కాంస్య పతకం సాధించిన సిద్దిపేట జిల్లా హోంగార్డు అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, కుమార్తె చిరుకోటి రష్మిత రెడ్డి,309+312=621 స్కోర్ తో రాణించింది. ఈ సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్ రష్మీ పెరుమాళ్.., ఐపిఎస్ అభినందించారు. ఈ విజయంతో తెలంగాణ రాష్ట్రానికి తీసుకువచ్చిన క్రీడాకారిణి ని కోచ్, రవిశంకర్ ను అభినందనలు తెలియజేశారు.

# కాంగ్రెస్ హయాంలో మహిళలకు పెద్దపీట

**-అన్ని రంగాల్లో చెన్నూరు మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తాం...**

**-రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనుల భూగర్భ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి...**



**మంచిర్యాల, జనవరి 20 (మన వార్త ప్రతినిధి):** స్వయం సహాయక సంఘాల మహిళలు అభివృద్ధి సాధించేలా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార గనుల భూగర్భ శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. జిల్లాలోని చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డీఆర్డీవో కిషన్ తో కలిసి ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ, చెన్నూరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఇంకా ఎక్కువ కష్టపడి ఉన్నతి సాధించాలని కోరారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. చెన్నూరు లో మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఒక పెట్రోల్ బంక్ ను సైతం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. చెన్నూరు మున్సిపాలిటీలో ఇంకా ఎక్కువ సహాయక సంఘాలలో మహిళలు చేరాలని తెలిపారు. చెన్నూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో డీఆర్డీవో అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ క్రీడా పోటీకి తాడికల్ విద్యార్థులు




**శంకరపట్నం:జనవరి20(మనవార్త ప్రతినిధి)** కరీంనగర్ జిల్లాలో నవంబర్ లో సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచిన తాడికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బూస అర్చన మరియు 9వ తరగతి చదువుతున్న సముద్రాల యశ్వంత్ ఈనెల 21నుండీ 23 వరకు నిజామాబాద్ జిల్లా కమ్మరపల్లిలో జరుగుతున్న ఎస్జీఎఫ్69 వ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ 17 సంవత్సరాల వయస్సు విభాగంలో పోటీకి ఎన్నికైనారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఆడెపు శ్రీనివాస్ తెలిపారు. ఈ ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ,ఉపాధ్యాయ బృందం మరియు తాడికల్ గ్రామ సర్పంచ్ సుజాత-తిరుపతి,గ్రామ ప్రజలు అభినందించారు.

# పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి




**రాజన్న సిరిసిల్ల, జనవరి 20 (మన వార్త)** పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పురపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద చురుగ్గా ఉండే భద్రత సిబ్బంది నియమించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ వినియోగించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లు జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వసతుల వివరాలు టీ- పోల్ లో నమోదు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అవసరమైన మేర పోలింగ్ బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ అధికారులు, సిబ్బంది, రిజర్వ్ సిబ్బందిని సిద్ధం చేసుకున్నామని వెల్లడించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గుర్తించామని అన్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లో గుర్తింపు కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, ఎన్నికల విభాగం అధికారులు ప్రవీణ్, మీర్జా ఫసహత్ అలీ బేగ్, అన్సార్, నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గట్టుఇప్పల పల్లి గ్రామాన్ని మండలం చేస్తూ కల్వకుర్తి ని జిల్లా కేంద్రం గా ప్రకటించాలి



కల్వకుర్తి నియోజకవర్గంలో ని గట్టుఇప్పల పల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తూ కల్వకుర్తి నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రం గా ఏర్పాటు చేయాలని గట్టుఇప్పల పల్లి గ్రామ బీ ఆర్ ఎస్ నాయకులు డిమాండ్ చేయడం జరిగింది, గట్టుఇప్పల పల్లి గ్రామంలో గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీ ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ గట్టుఇప్పల పల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని గతంలో 2_3 దఫాలుగా రిలే నిరాహార దీక్షలు, వివిధ రకాల నిరసన దీక్ష లు, కల్వకుర్తి MLA క్యాంప్ కార్యాలయం ముట్టడి చేసి, పాద యాత్ర ద్వారా స్థానిక MRo, RDo కలెక్టర్ అప్పటి సంబందిత MLa, Mp , మీాజ, జిల్లా మంత్రులు, ఇన్ చార్జ్ మంత్రులు ముఖ్య మంత్రి వరకు కూడా వెళ్లి విన్న వించినా మాకు మండల కేంద్రము రాలేదని, గత ఎన్నికల్లో ఆమన్ గల్ లో బీ ఆర్ ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ గారు మరియు కల్వకుర్తి లో జరిగిన సభలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కూడా అధికారంలోకి వస్తే మండలం ప్రకటిస్తామని తెలియజేసిన ఆ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ని ఆశీర్వదించారని అప్పటి బీ ఆర్ ఎస్ మీాజ కసిరెడ్డి నారాయణ్ రెడ్డి గారు కాంగ్రెస్ తరపున MLA గా గెలిచారని , ఆయన గతంలో mlc గా ఉన్న సమయంలో గట్టుఇప్పల పల్లి మండల కేంద్రము గా ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని కానీ MLA గెలిచిన తర్వాత హామీని విస్మరించారని వారు అన్నారు, ఈ ప్రాంత వాసి అయిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా అయినందున ఇప్పటికైనా మీారు గారు గట్టుఇప్పల పల్లి ని మండల కేంద్రంగా ప్రకటిస్తూ, రేవంత్ రెడ్డి గారి సొంత ప్రాంతమైన కల్వకుర్తి ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని లేని పక్షంలో బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మళ్లీ నిరసన దీక్షలు, ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేసారు... ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,బీ ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు ఏదుల రాజు,ఉపాధ్యక్షుడు కానుగుల జంగయ్య, నాయకులు మండల కృష్ణయ్య, శరత్ చంద్ర శర్మ, ఆంజనేయులు గౌడ్, బొల్లి కృష్ణ, కోండల్ వాల్మీకి, ఇట్యాల రవీందర్, జోలం లింగం, ఈదమయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## వడ్డీలేని రుణాలు ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి



**సిద్దిపేట జిల్లా, జనవరి 20, మన వార్త ప్రతినిధి** చేర్యాల పట్టణంలో కళ్యాణి గార్డెన్ లో ఇందిరా మహిళ శక్తి సంబరాల్లో భాగంగా చేర్యాల పట్టణంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సదానందం, ఏఎంసి చైర్మన్ నల్ల నాగుల శ్వేత, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, ఎంపిడిఓ, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఇదే వేదిక మీద 6 నెలల క్రితం ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ చేసుకున్నాం అలాగే అనేక సంక్షేమ కార్యక్రమాలు ద్వారా అందరూ లబ్ది పొందుతున్నారు. జిల్లాలో 12500 ఇండ్లు మంజూరు కాగా 9500 గ్రౌండింగ్ అయ్యాయని ఇప్పటి వరకు 137 కోట్ల రూపాయలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసింది. రేషన్ కార్డులు 26721 కొత్త రేషన్ కార్డులు 74386 మంది సభ్యులను పాత రేషన్ కార్డులలో చేర్చడం జరిగింది. రేషన్ కార్డు దారులకు 441 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేస్తుంది. మహాలక్ష్మి కింద 1,79,834 గ్యాస్ సిలిండర్ లబ్ధిదారులకు 45 కోట్ల 65 లక్షలు ఖాతాల్లో జమ చేసింది. గృహ జ్యోతి పథకం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 2,06,354 గృహాలకు 196 కోట్ల రూపాయలు ప్రభుత్వం విద్యుత్ శాఖకు అందించింది. రైతు భరోసా పథకం కింద 3,20,379 రైతులకు 355 కోట్ల రూపాయలు మంజూరు రైతుల ఖాతాల్లో జమ చేసింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 7కోట్ల 20 లక్షల మంది మహిళలు ప్రయాణానికి 240 కోట్ల రూపాయలు ఆర్టీసీ కి అందివ్వడం జరిగింది. ఇందిరా మహిళ శక్తి పథకం కింద ఇదివరకే గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు చీరల పంపిణీ చేసుకున్నాం నాణ్యమైన చీరలు కావున తయారీలో ఆలస్యం వల్ల ఈరోజు అర్బన్ ప్రాంతాల్లో మహిళలకు 4 మున్సిపాలిటీల్లో 11000 పైగా మహిళలకు చీరల పంపిణీ గ్రూప్ లో ఉన్నవారికే కాకుండా 18 సంవత్సరాల పై బడిన ప్రతి మహిళలకు అందించడం జరుగుతుంది. వడ్డీలేని రుణాలు పట్టణాల్లో 1058 స్వయం సహాయక సంఘాల కు 3 కోట్ల 74 లక్షలు సంఘాలకు వడ్డీలేని రుణాలు అందివ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం పట్టణ పేదరిక నిర్మూలన-మెప్మా చేర్యాల పట్టణంలో 49 స్వయం సహాయక సంఘాలకు 10,05,977 రూపాయల చెక్కును పంపిణీ చేశారు.

# గోశాలల నిర్మాణానికి ప్రభుత్వ చర్యలు

**-రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సెక్రటరీ ఇలంబర్తి...**

**-రాజన్న సిరిసిల్ల, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్...**

**రాజన్న సిరిసిల్ల, జనవరి - 20 (మన వార్త)** అధునాతన గోశాలల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సెక్రటరీ ఇలంబర్తి తెలిపారు. అధునాతన పద్ధతుల్లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి, యాదాద్రి భువనగిరి లక్ష్మీనరసింహ స్వామి, ఆలయాలకు అనుబంధంగా గోశాలల నిర్మాణం తదితర అంశాలపై రాజన్న సిరిసిల్ల, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సెక్రటరీ ఇలంబర్తి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ ఈఓ రమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం....



**వేములవాడ, జనవరి-20 (మన వార్త)**వాసవికన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా వేములవాడ శ్రీ ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్రం లో గల వాసవి మాత టెంపుల్ యందు ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమంను రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బుస్సా దశరథం జ్యోతిని వెలిగించి ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘశీ అధ్యక్షుడు సిద్ధంశెట్టి వేణు మరియు సత్రం కోశాధికారి కటకం కిషన్ మరియు సత్రం మెయింటెనెన్స్ కమిటీ చైర్మన్ నల్ల ప్రభాకర్, మరియు పట్టణ పుర ప్రముఖులు కట్కూరి శ్రీనివాస్, నగుబోతు రవీందర్,కముటాల వేణు, దైత కుమార్, మాడిశెట్టి కృపాల్,కటకం జనార్దన్, నూక శ్రీనివాస్, పైడి శ్రీనివాస్, దైత సతీష్, దెబ్బేటి శ్రీనివాస్ మరియు జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు చేపూరి రవీందర్ మరియు పుర ప్రముఖులు, ఆర్య వైశ్య మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది, ఇట్టి కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన వాసవి ఆర్య వైశ్య నిత్యన్న సత్రం అధ్యక్షులు కృషి రత్న బుస్సా శ్రీనివాస్ కు మరియు సత్రం మేనేజర్ మదూరి శ్రీనివాస్ కి మరియు వారి కార్యవర్గానికి రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ పక్షాన అభినందనలు తెలిపారు.

## జాతరలో పనులన్నీ త్వరగా పూర్తి చేయాలి

**-ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...**

**ములుగు జనవరి 20 మనవార్త** మేడారం మహాజాతరకు ఇంకా వారం రోజుల సమయం మాత్రమే మిగిలి ఉన్నందున తుది దశకు చేరుకున్న అన్ని పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేసి,అవసరమైన మెరుగులు దిద్దాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.మంగళవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలోని మేడారం హరిత హోటల్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భక్తులు ఎక్కువగా ఇబ్బందులు పడే అంశాలైన తాగునీరు, మరుగుదొడ్లు, వంటివి నిర్వహణ మరింత మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇందుకోసం జంపన్న వాగులో నిరంతరం షిఫ్టుల వారీగా గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా జాతర ప్రాంతంలోని కీలక ప్రాంతాల్లో ఫైర్ ఇంజిన్లను మోహరించాలని తెలిపారు.భక్తుల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించి టీటీడీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన 50 పడకల ఆసుపత్రిలో నిపుణులైన వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మేడారం జాతరను సమర్థవంతంగా నిర్వహించినప్పుడే జాతర నిజంగా విజయవంతమైనదిగా భావించవచ్చని పేర్కొంటూ, ఇందుకోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర చరిత్రలో హైదరాబాద్ వెలుపల నిర్వహించిన కేబినెట్ సమావేశాన్ని కూడా సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగం కీలక పాత్ర పోషించిందని ఆయన మారుమూల అటవీ ప్రాంతమైన మేడారంలో ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సజావుగా నిర్వహించినందుకు అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఇది జిల్లా యంత్రాంగం సమన్వయం, అంకితభావానికి నిదర్శనమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి



**రాజన్న సిరిసిల్ల జనవరి 20 (మన వార్త)**ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తు చేపట్టి నేరస్తులకు తప్పకుండా శిక్ష పడేలా కృషి చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కేసుల విచారణలో ఎలాంటి జాప్యం జరిగినా సహించేది లేదని స్పష్టం చేశారు.పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరంగా పరిష్కరించేందుకు న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రాసిక్యూషన్‌లో భాగంగా కోర్టు వారు జారీ చేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై, తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు.రాబోయే మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా జరిగేలా అధికారులు అందరూ బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రతా పరమైన అన్ని చర్యలు చేపట్టాలని కోరారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని,ప్రతి రోజు రౌడి,హిస్టరీ షీటర్స్ ని తనిఖీ చేస్తూ వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈసమావేశంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి ఐపీఎస్.,అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, వేంకటేశ్వర్లు, శ్రీనివాస్, డిసిర్బీ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రవి, పిసిఆర్ ఇన్స్పెక్టర్ మధుకర్, ఆర్.ఐ లు మధుకర్, యాదగిరి, రమేష్, ఎస్.ఐ లు ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిటియు 2026 క్యాలెండర్ ఆవిష్కరణ..




**జమ్మికుంట, జనవరి 20( మన వార్త ప్రతినిధి):**తెలంగాణ టీచర్స్ యూనియన్ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు జమ్మికుంట ఎంఆర్సి వద్ద టిటియు 2026 క్యాలెండర్ ను జమ్మికుంట మండల విద్యాధికారి శ్రీమతి హేమలత చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించుటలో టి టి యు సంఘము ముందు ఉంటుందని, పదవ తరగతి ఫలితాల్లో జమ్మికుంట మండలాన్ని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపాలని, మండల పరిషత్ పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని 3 వ తరగతి విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దామెర సుధాకర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) జమ్మికుంట గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్, తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి పోలంపల్లి ఆదర్శన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలంపెల్లి ఆదర్శన్ రెడ్డి మాట్లాడుతూ చాలాకాలంగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు అన్నింటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల యొక్క అన్ని రకాల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, ఉద్యోగులందరికీ పిఆర్సి అమలు చేయాలని, ఉపాధ్యాయులు ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు, జిపిఎఫ్ లోన్లు, టీఎస్ జిఎల్ఐ లోన్లు వెంటనే క్లియర్ చేయాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దేవోజు నాగరాజు, తోట వేణుగోపాల్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు రావుల రమేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు రాసపల్లి సరిత, జిల్లా కార్యదర్శులు ఆకుల వేణుగోపాల్, జూపాక వీరస్వామి, మండల కార్యవర్గ సభ్యులు రజిని, సుజాత, విజయకుమార్, సారంగం, వినీత, అనూష, ఉపాధ్యాయులు లక్ష్మణ్, రాణి, పద్మ, సంధ్యారాణి, శిరీష, రవి, ప్రదీప్ రెడ్డి, రాజేందర్, దానం శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సీఎం కప్ గ్రామ స్థాయి క్రీడలు...



**చిన్న శంకరంపేట జనవరి 20 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలంలోని క్లస్టర్ స్థాయి సీఎం కప్ క్రీడలు నేటితో ముగిసాయి, మదూర్ క్లస్టర్ వాలీబాల్ పోటీలలో శాలిపేట బాలుర జట్టు విజయం సాధించింది, కోకో క్రీడలో గజగట్లపల్లి మదూర్ బాలికల జట్లు విజయం సాధించాయి, సూరారం క్లస్టర్ కోకో క్రీడలో ధరిపల్లి, వాలీబాల్ క్రీడల్లో సూరారం, కబడ్డీ క్రీడలో జంగారై గ్రామాల జట్లు విజయం సాధించి మండల స్థాయికి ఎంపిక అయ్యాయి, మిర్జాపల్లి క్లస్టర్లో వాలీబాల్ వెంకటరావుపల్లి జట్టు విజయం సాధించడంతో కబడ్డీ చెన్నై పల్లి, కోకో వెంకట్రావుపల్లి జట్లు విజయం సాధించాయి చందంపేట క్లస్టర్ పరిధిలో వాలీబాల్ మరియు కోకో రెండు క్రీడలలో కూడా చందంపేట జట్టు విజయం సాధించాయి, గ్రామాల్లో గెలిచిన జట్లను మండల స్థాయికి ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి పుష్పవేని తెలిపారు.

## ముందుగా బయలుదేరు-క్షేమంగా గమ్యం చేరు



**-రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించిన ఎస్సై సౌజన్య...**

**బెజ్జంకి జనవరి20(మనవార్త ప్రతినిధి)**అరైవ్-అలైవ్ క్యాంపెయిన్‌లో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో మంగళవారం బెజ్జంకి ఎస్సై బోయిని సౌజన్య,మహిళలు, పురుషులు, వాహనదారులతో కలిసి బెజ్జంకి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుండి జూనియర్ కళాశాల వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై సౌజన్య మాట్లాడుతూ వాహనదారులకు రహదారి భద్రత ఎంత ముఖ్యమో,మోటారు వాహనాలు నడుపుతున్న సమయంలో రోడ్డు నియమాలను పాటించకపోవడం వల్ల జరిగే ప్రమాదాలు,వాటి వల్ల ప్రాణనష్టం జరుగుతున్న విషయాలను అవగాహన కల్పించారు.అలాగే రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి వాహనదారి బాధ్యత ఎంతో కీలకమని,వాహనదారులందరితో రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించి,తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడే విధంగా వాహనాలు నడపాలని ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడప వారు తప్పకుండా సీటు బెల్ ధరించాలని, మద్యం సేవించి వాహనాల వద్దని,ఈ కార్యక్రమం ద్వారా రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించి,ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యమని, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించి హెల్మెట్ లేని వారికి హెల్మెట్ బహుకరించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి ఏ ఎస్సై శంకర్ రావు,బెజ్జంకి కానిస్టేబుల్స్ రమేష్, యాదగిరి, సౌజన్య,వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## టిపీటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ..




**జమ్మికుంట, జనవరి 20( మన వార్త ప్రతినిధి):**టిపీటిఎఫ్ క్యాలెండర్ ను జమ్మికుంట మండల తహసిల్దార్ వెంకటరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్ మాట్లాడుతూ ప్రభుత్వము ఉద్యోగ ఉపాధ్యాయుల పైన మోయలేని భారాన్ని మోపుతూ పాఠశాలలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని, ఉద్యోగులకు ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ డి.ఎ లను ఇవ్వకపోవడం పిఆర్సి ని ప్రకటించకపోవడం,రిటైర్మెంట్ అయినటువంటి ఉద్యోగులకు రావలసిన భత్యాలు ఇవ్వకపోవడం వల్ల ఉపాధ్యాయులు ఆందోళనతో అనారోగ్యబారిన పడుతూ మృతి చెందుతున్నారని అన్నారు.వారు మృతి చెందుతున్నా ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాల పని వేళలను మార్చడం ద్వారా అసంబద్ధ పనివేళల వల్ల,ఉపాధ్యాయులు రోడ్డు ప్రమాదాలకు గురై మరణిస్తున్న ప్రభుత్వం కించిత్తు సానుభూతిని ప్రకటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే రిటైర్మెంట్ పొందిన ఉద్యోగులకు వారికి రావాల్సిన బకాయిలు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏ లను వెంటనే ప్రకటించాలని,50శాతం ఫిట్మెంట్తో పి.ఆర్. సి ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల టి.పి.టి.ఎఫ్ అధ్యక్షులు కొండపాక తిరుపతి, ప్రధాన కార్యదర్శి పాక కుమారస్వామి, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కోడిగూటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ..



**ఇల్లందకుంట, జనవరి20(మన వార్త ప్రతినిధి):** ఇల్లందకుంట మండలం వాగొడ్డు రామన్నపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ సహకారం తో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను లబ్దిదారులకు ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ధర్మకర్త కారింగుల రాజేందర్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా లబ్ధి దారులకు విడతల ద్వారా లబ్ధి చెందే విధంగా పేదవారి స్వంత ఇంటి కలను నిజం చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రణవ్ కు ధన్యవాదాలు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అన్నారపు సంతోష్, చింతం వంశీ, తెప్ప రాంబాబు,తెప్ప విజయ్ ,గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు..




**ఇల్లందకుంట,జనవరి20(మన వార్త ప్రతినిధి):** ఇల్లందకుంట వాసవి క్లబ్, వాసవి వనితక్లబ్ ఆధ్వర్యంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా సిరిసేడు శివాలయంలో అభిషేకాలు ప్రత్యేక పూజలు పారాయణం అర్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కడెం వేణు,కార్యదర్శి చిదురాల వెంకటేశ్వర్లు, కోశాధికారి గుండా అన్వేష్,వాసవి వనిత క్లబ్ కార్యదర్శి గుండా రజిని, కోశాధికారి గోలి శకుంతల, జెడ్ సి రమేష్,ఆర్ఎస్ గుండా కేదారి, వాసవి క్లబ్ సభ్యులు రంగాల ప్రవీణ్ కుమార్ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వార్డు ప్రజలు..



**హుజురాబాద్,జనవరి20 ( మన వార్త ప్రతినిధి):**కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో మంగళవారం హుజూరాబాద్ పట్టణం లోని 18వ వార్డుకు సంబంధించిన సుమారు 50మంది కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా వోడితల ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీల అమలుతోపాటు రాష్ట్ర అభివృద్ధి చేస్తున్నందున కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రజల ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ప్రజా పాలనలో రాష్ట్రం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. రానున్న కాలంలో ప్రజలకు మరింత చేరువగా పరిపాలన ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా 18 వ వార్డు సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరామని చెప్పారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి పనులు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని, ప్రణవ్ వెంట నడుస్తూ అభివృద్ధిలో పాలుపంచుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో 18 సభ్యులు జమాలపూర్ రాణి, జమాల్ పూర్అనిల్,కందుల సందీప్ జన్ను మార్టిన్, కోయిల్ కార్ సాయిరాం, కోయిలకార్ శ్రీకాంత్, తాళ్లపల్లి నరేష్, నాగరాజు, వెంకట్రాజం, అనిత, సబితా, అనిత, పర్వీన్, విజయ, స్వప్న, శశిరేఖ, రామ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎక్కటి సంజీవ్ రెడ్డి తండ్రి మరణించగా వొడితల ప్రణవ్ పరామర్శ..



**ఇల్లందకుంట,జనవరి 20( మన వార్త ప్రతినిధి):** ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బోగంపాడ్ మాజీ ఎంపీటీసీ ఎక్కటి సంజీవ్ రెడ్డి తండ్రి ఎక్కటి మల్లారెడ్డి మరణించగా కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పూలతో ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సినిమాకు హ్యాట్సాఫ్ దండోరా చూసి

## జూనియర్ ఎన్టీఆర్ మనసు కదిలిందా..!



**హైదరాబాద్** ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన దండోరా చిత్రం అన్ని వర్గాల నుంచి ప్రశంసలు అందుకుంటోంది. ఈ చిత్రాన్ని చూసిన అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ చిత్రం ఎంతో లోతైన భావాలతో, ఆలోచింపజేసే కథనంతో రూపొందిందని పేర్కొన్నారు. కథలోని భావోద్వేగాలు ప్రేక్షకుల మనసులను తాకేలా ఉన్నాయని, ప్రతి సన్నివేశం బలమైన సందేశాన్ని అందిస్తుందని కొనియాడారు. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, బిందు మాధవి తమ పాత్రలకు ప్రాణం పోసారని, వారి నటన సినిమా మొత్తం ఆకట్టుకుందని జూనియర్ ఎన్టీఆర్ ప్రశంసించారు. కథను మన మూలాలకు దగ్గరగా చూపిస్తూ చక్కగా తెరకెక్కించిన దర్శకుడు మురళీ కాంత్ ప్రతిభకు హ్యాట్సాఫ్ అన్నారు. అంతేకాదు ఈ మంచి ప్రయత్నాన్ని ప్రోత్సహించి నిర్మించిన రవీంద్ర బెనర్జీకి అభినందనలు తెలిపారు. ఈ చిత్రంలో పనిచేసిన ప్రతి నటుడు, సాంకేతిక నిపుణుడు అభినందనలకు అర్హులని చెప్పారు. జూనియర్ ఎన్టీఆర్ లాంటి పెద్ద స్టార్ నుంచి ప్రశంసలు అందడంతో చిత్ర బృందం ఆనందంలో మునిగిపోయింది. దర్శకుడు భావోద్వేగానికి లోనై, ఎన్టీఆర్ తన పేరును ప్రస్తావించడమే తనకు గొప్ప గౌరవమని వెల్లడించారు. నిర్మాత కూడా ఇది తమకు లభించిన అసలైన విజయమని సంతోషం వ్యక్తం చేశారు. గత ఏడాది డిసెంబర్ 25న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం ప్రస్తుతం ఆన్‌లైన్ వేదికలో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. జూనియర్ ఎన్టీఆర్ ప్రశంసలతో ఈ సినిమాకు ఒక్కసారిగా విపరీతమైన ఆదరణ పెరిగింది. కుటుంబ ప్రేక్షకులతో పాటు యువత కూడా ఈ చిత్రాన్ని ఆసక్తిగా చూస్తుండటంతో దండోరా పేరు ఇప్పుడు ప్రతి చోటా చర్చనీయాంశంగా మారింది.

# ముందు కష్టం తప్పదు..




**న్యూఢిల్లీ** భారత జట్టు ప్రముఖ బ్యాట్స్‌మన్ రిషభ్ పంత్ పని జీవన సమతుల్యతపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముందుగా మన పని పట్ల పిచ్చిగా ప్రేమ చూపించి కష్టపడాలని, ఆ తర్వాతే జీవితంలో విశ్రాంతి మరియు ఆనందం దక్కుతుందని యువతకు సూచించారు. ప్రతి ఒక్కరూ తమ పరిమితులను దాటి ఆలోచించాలని, ఏ సమస్య వచ్చినా దానినుంచి నేర్చుకుని ముందుకు సాగాలని తెలిపారు. తప్పుల నుంచి పాఠాలు నేర్చుకుంటే అద్భుతమైన ఫలితాలు వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. తన జీవిత లక్ష్యం దేశం కోసం ఆడి విజయాలు అందించడమేనని పంత్ చెప్పారు. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోవడం తన జీవితంలో ఎంతో బాధాకరమైన సంఘటన అని గుర్తు చేసుకున్నారు. అయినప్పటికీ సానుకూల దృక్పథంతో ముందుకు సాగడం నేర్చుకున్నానని తెలిపారు. చిన్నతనంలో ఆర్థిక పరిస్థితులపై పెద్దగా దృష్టి పెట్టకుండా పూర్తిగా ఆటపైనే దృష్టి పెట్టినట్టు చెప్పారు. ఇటీవలి కాలంలో ఎదురైన పరిస్థితుల కారణంగా జీవితం పట్ల, ఆట పట్ల తన ఆలోచన విధానంలో మార్పు వచ్చిందని వెల్లడించారు. కష్టపడే తత్వం, సహనం, నేర్చుకునే మనస్తత్వం ఉంటేనే జీవితంలో నిజమైన విజయం సాధ్యమవుతుందని పంత్ స్పష్టం చేశారు.

# రూ.300 కోట్ల ఘన విజయం..




**హైదరాబాద్** మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సంక్రాంతి బ్లాక్‌బస్టర్ 'మన శంకర వరప్రసాద్ గారు' బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టిస్తోంది. విడుదలైన కేవలం 9 రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్ల వసూళ్ల మార్కును దాటడంతో చిత్రబృందం ప్రత్యేక సంబర దృశ్యాన్ని విడుదల చేసింది. ప్రేక్షకుల నుంచి లభిస్తున్న అపూర్వ స్పందనతో థియేటర్లలో ఇంకా హౌస్‌ఫుల్ షోలు కొనసాగుతున్నాయి. చిరంజీవి మాస్ ఎనర్జీ, వినోదాత్మక నటన అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటుండగా, నయనతార పాత్ర సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విక్టరీ వెంకటేష్ అతిథి పాత్రకు లభించిన స్పందన కూడా సినిమాకు మరింత బలాన్నిచ్చింది. భీమ్స్ సిసిరోలియో సంగీతం, నేపథ్య సంగీతం ప్రేక్షకులను ఉత్సాహపరుస్తూ ప్రతి సన్నివేశానికి అదనపు శక్తిని అందిస్తోంది. దేశీయ మార్కెట్‌తో పాటు ఉత్తర అమెరికాలోనూ ఈ సినిమా అద్భుతమైన వసూళ్లు సాధిస్తూ దూసుకుపోతోంది. జనవరి 12న విడుదలైన ఈ చిత్రం రెండో వారంలోనూ అదే జోరును కొనసాగిస్తూ థియేటర్లలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పింది. కుటుంబ ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో థియేటర్లకు తరలిరావడంతో వసూళ్ల ప్రవాహం తగ్గకుండా కొనసాగుతోంది. ఈ ఘన విజయంతో చిత్ర యూనిట్ ఆనందోత్సాహాల్లో మునిగిపోయింది. అభిమానులు సోషల్ మాధ్యమాల్లో సంబరాలు వ్యక్తం చేస్తూ మెగాస్టార్ మరోసారి తన స్టామినాను నిరూపించారని ప్రశంసలు కురిపిస్తున్నారు. మొత్తంగా చూస్తే, 'మన శంకర వరప్రసాద్ గారు' 2026 ఆరంభంలోనే తెలుగు చిత్ర పరిశ్రమకు గర్వకారణమైన ఘనతను అందించింది.

# టీ20 ప్రపంచకప్ ముంగిట షాక్..



**నాగ్‌పూర్** మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ నేపథ్యంలో భారత యువ క్రికెటర్ రింకూ సింగ్ తీవ్ర వివాదంలో చిక్కుకున్నారు. సోషల్ మీడియాలో ఆయన షేర్ చేసిన ఒక కృత్రిమ మేధ ఆధారిత వీడియో హిందువుల మనోభావాలను దెబ్బతీసిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సరదాగా పోస్ట్ చేసిన ఈ వీడియో ఇప్పుడు పెద్ద దుమారంగా మారింది. ఈ వీడియోలో ఒకవైపు రింకూ సింగ్ సిక్సర్లు బాదుతూ కనిపించగా, మరోవైపు హనుమంతుడు, శివుడు, విష్ణువు, వినాయకుడు ఒక కారులో ప్రయాణిస్తున్నట్లుగా చూపించారు. హనుమంతుడు వాహనం నడుపుతుండగా మిగతా దేవుళ్లు వెనుక సీట్లలో కూర్చుని సన్ గ్లాసులు ధరించి ఆనందంగా ఉన్నట్లు చిత్రీకరించారు. ఈ వీడియోకు రింకూ "నిన్ను క్రికెటర్‌గా ఎవరు చేశారో తెలుసా" అనే భావంతో కూడిన వ్యాఖ్యను జత చేయడంతో వివాదం మరింత ముదిరింది. ఈ వీడియో సనాతన ధర్మాన్ని కించపరుస్తోందని కర్ణి సేన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే రింకూ సింగ్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేయకపోతే పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించింది. ఇదిలా ఉండగా రింకూ సింగ్ న్యూజిలాండ్‌తో జరిగే ఐదు టీ20ల సిరీస్‌కు సిద్ధమవుతున్నారు. నాగ్‌పూర్ వేదికగా తొలి మ్యాచ్ జరగనుండగా, ప్రపంచకప్‌కు ముందు ఈ సిరీస్‌ను కీలకంగా భావిస్తోంది భారత జట్టు. అయితే ఈ వివాదం రింకూ ఆటపై ప్రభావం చూపుతుందా అనే ఆందోళన అభిమానుల్లో నెలకొంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com